# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :133 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 23 SEPTEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 133 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 23 సెప్టెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## 80 ప్లస్ ఉంటే ఇంటి నుంచే ఓటు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో అతి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్లు దాటినవారు ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగించుకునే సదుపాయాన్ని కల్పించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ సదుపాయాన్ని కోరుకున్న వారికి ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగానికి అవకాశం

మిగతా 2లో...

## ఆరు గ్యారంటీలతో ...

# కాంగ్రెస్ గట్టెక్కించేనా..!




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ దూకుడు పెంచే దిశగా అడుగులేస్తోంది. ఆరు గ్యారెంటీ హామీల పేరుతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లే పనిలో పడింది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఏకంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల సమరంలోకి దిగింది. నియోజకవర్గాల్లో ప్రచారం కూడా

మిగతా 2లో...

## ఇబ్బంది కరంగా మారుతున్న

## ప్రధాని వ్యాఖ్యలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్ర విభజనపై మరోసారి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ విషయంలో బీజేపీని టార్గెట్ చేస్తున్నాయి బీఆర్ఎస్, కాంగ్రెస్. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోదీ చేసిన వ్యాఖ్యలు? తెలంగాణకు చెందిన కమలనాథులకు ఇబ్బందికరంగా మారాయి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎంతో ప్రయాసతో జరిగింది. రక్తపుటేర్లు పారాయి. రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇటు తెలంగాణ, అటు ఏపీలోనూ సంబరాలు చేసుకోలేకపోయాయి. విభజన

మిగతా 2లో...

## బిఆర్ఎస్‌కు

## ఒకరు ఇన్.. ఒకరు అవుట్

■ మైనంపల్లి బిఆర్ఎస్ కు గుడ్ బై ■ గులాబీ గూటికి ఏపూరి సోమన్న

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార బిఆర్ఎస్ పార్టీలో వింత పరిణామాలు ఎదురవుతున్నాయి. మూడోసారి ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పావులు కదుపుతుంటే, మరోపక్క పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి ముఖ్య నేతలను ఆకర్షించే పని ఒకపక్క నడుస్తుంటే, మరోపక్క బిఆర్ఎస్ నుంచి జంపు జిలానీల పర్వం నడుస్తుంది. శుక్రవారం వైయస్సార్ టిపిలో కీలకంగా పని చేసిన ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలో

మిగతా 2లో...

## బిఆర్ఎస్ పార్టీలోకి ఏపూరి సోమన్న

### తెలంగాణ ఉద్యమకారుడుకి కీలక పదవి దక్కే అవకాశం?



తెలంగాణ బ్యూరో - ప్రభాత సూర్యుడు

ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, వైయస్సార్ టిపి కీలక నేత ఏపూరి సోమన్న త్వరలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోబోతున్నారు ? ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ముఖ్య నేతలు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ఏపూరి సోమన్నతో మంతనాలు జరిపారు. అందులో భాగంగానే ఏపూరి సోమన్న శుక్రవారం కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలో చేరే తన నిర్ణయాన్ని కేటీఆర్ కు వివరించినట్లు తెలుస్తోంది. సోమన్న నిర్ణయాన్ని



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. షర్మిల వైయస్సార్ తెలంగాణ పార్టీ ఏర్పాటు చేసినప్పటి నుండి ఏపూరి సోమన్న తన పాటలతో, గళంతో షర్మిల వెంటే ఉండి వైయస్సార్ టిపి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కీలకంగా పని చేశారు. అయితే గత కొద్ది రోజులుగా వైఎస్ఆర్ టిపి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలన్న షర్మిల నిర్ణయాన్ని, షర్మిల ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో విలీనం ప్రక్రియ చక చక కొనసాగుతున్న నేపథ్యంలో, పార్టీ విలీనం అంశాలేవి ఏపూరి సోమన్నతో

మిగతా 2లో...

## ఆల్ ఈజ్ వెల్

■ ఆ ముగ్గురు సాటిస్ఫైడ్
■ కీలకంగా వ్యవహరించిన కేటీఆర్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడురి

కర్ర విరగకుండా, పాము చావకుండా ఆ ముగ్గురు నేతలను సంతృప్తి పరచడంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చాకచక్యంగా వ్యవహరించారు. 115 మందితో ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడత లిస్టు ప్రకటించిన విషయం తెలిసింది. అయితే జనగామ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ కేటాయించకుండా జనగామ నియోజకవర్గం టికెట్ ను కెసిఆర్ పెండింగ్లో పెట్టారు.

మిగతా 2లో...

## తెలంగాణలో మహిళా ఓటర్లే కీలకం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం బిల్లు-2023' లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఉభయ సభల ఆమోదం అనంతరం రాష్ట్రపతి ముద్రతో బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే నియోజకవర్గాల పునర్విభజన పూర్తైన తర్వాతే ఈ బిల్లు అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది.ఇదిలా ఉండగా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని మహిళలే నిర్ణయించుతోన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అంశం కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఎందుకంటే చాలా నియోజవర్గాల్లో పురష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే

మిగతా 2లో...

## బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగ..!

ఖమ్మం- ప్రభాత సూర్యుడు

సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వొద్దని అసమ్మతి వర్గం పట్టు. అయినా అధిష్ఠానం సిట్టింగ్‌కే టికెట్ ఇవ్వడంతో గుర్రుగా ఉన్నారు అసంతృప్త నేతలు. సహాయ నిరాకరణతో ఎమ్మెల్యేని ఒంటరిని చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇల్లందు బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు చల్లారడం లేదు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ వర్గాల మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నాలు ఫలితం ఇవ్వలేదు. ఈ పరిణామాలు గులాబీ కేడర్‌లో గుబులు పుట్టిస్తున్నాయి.ఇల్లందు బీఆర్ఎస్‌లో అసమ్మతి చల్లారడం లేదు. తాము వ్యతిరేకించినా సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఇవ్వడంపై అసమ్మతి వర్గం భగ్గుమంటోంది. కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన హరిప్రియకి టికెట్ ఇవ్వొద్దని మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అసమ్మతి నేతలు పార్టీ పెద్దలపై చివరి దాకా ఒత్తిడి తెచ్చారు. రహస్యభేటీలతో అసమ్మతి వర్గాన్ని ఏకం చేశారు. దీంతో ఓ దశలో హరిప్రియకి టికెట్ డౌటేనన్న ప్రచారం జరిగింది. కానీ చివరికి సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ప్రకటించడంతో అసమ్మతి నేతలు రగిలిపోతున్నారు. ఎమ్మెల్యే భర్త హరిసింగ్‌పై బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఎమ్మెల్యే భర్త సొంత పార్టీ నేతలనే ఎన్నో ఇబ్బందులు పెట్టాడని, ఆయన వ్యవహారశైలితో ఇల్లందులో

మిగతా 2లో...

## నవదీప్‌కు బిగిస్తున్న ఉచ్చు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మాదాపూర్ డ్రగ్స్ కేసులో హీరో నవదీప్‌కు మెల్లిమెల్లిగా ఉచ్చు బిగుసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు కాగా.. ఇప్పుడు నవదీప్‌కు నార్కోటిక్ విభాగం పోలీసులు నోటీసులు జారీ చేశారు. సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసిన అధికారులు.. ఈనెల 23న బషీర్‌బాగ్‌లోని ఎన్సీబీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొన్నారు. అయితే.. మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్‌ను ఏ-29గా పోలీసులు చేర్చారు. దీంతో.. ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం

మిగతా 2లో...

### ఇబ్బంది కరంగా మారుతున్న

# ప్రధాని వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో విష బీజాలు నాటబడ్డాయి. వాజ్‌పేయి హయాంలో 3 రాష్ట్రాలు ఏర్పాటైన మాదిరిగా అదే ఉత్సాహంతో తెలంగాణను ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది. ఈ రోజు తెలంగాణ ఒక కొత్త శిఖరానికి చేరుకునేది..” అంటూ ప్రధాని మోదీ చేసిన కామెంట్స్. సరిగ్గా ఈ వ్యాఖ్యలే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మరికొద్దిరోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోదీ చేసిన వ్యాఖ్యలను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో పడ్డాయి మిగతా పక్షాలు. తెలంగాణ విరోధి అంటూ ప్రధాని మోదీని టార్గెట్ చేయటంతో పాటు?బీజేపీకి సూటిగా ప్రశ్నలు సంధిస్తున్నారు. ఫలితంగా తెలంగాణలోని రాష్ట్ర నాయకత్వం అంతర్మథనంలో పడినట్లు కనిపిస్తోంది.నిజానికి గత ఏడాది బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ప్రధాని మోదీ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. విభజన సరిగా జరగలేదన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేందుకు దోహదపడిన ఏపీని సిగ్గుపడేలా కాంగ్రెస్ విభజించిందని ఆరోపించారు. అప్పట్లో ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని పలు పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమకారులు తీవ్రంగా స్పందించారు. మరోసారి ఇదే తరహా వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. వందలాది మంది అమరవీరుల త్యాగాలను కించపరచటమే అని చెబుతున్నారు.తెలంగాణ పోరాట స్ఫూర్తిని కించపర్చేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తీవ్రంగా స్పందించాయి. బీఆర్ఎస్ లోని మంత్రులతో పాటు ముఖ్య నేతలందరూ స్పందించారు. ప్రధాని మోదీ తెలంగాణ విరోధి అని, మరోసారి విషం చిమ్మారని ఆరోపిస్తున్నారు. వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరపున స్వయంగా రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును తప్పుపట్టేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు చేశారని ఆగ్రంహ వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను అవహేళన చేస్తూ ప్రధాని మోదీ మాట్లాడటం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానించడమే అని ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర నాయకత్వంలోని నేతలంతా మోదీతో పాటు బీజేపీపై ఓ రేంజ్ లో ఫైర్ అవుతున్నారు.మోదీ వ్యాఖ్యలతో తెలంగాణ కమలనాథులు అంతర్మథనంలో పడిపోయారు. ఒక్కరిద్దరు నేతలు తప్ప? మిగతవారి నుంచి కౌంటర్ ఇవ్వలేని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో ఇదే తరహా వ్యాఖ్యలు చేయటంతో పాటు? కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విభజనపై మోదీ చేసిన కామెంట్స్? ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారట..! అయితే మోదీ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ సమర్థించారు. రాహుల్ గాంధీ ట్వీట్‌కు బండి సంజయ్ స్పందిస్తూ? 1400 మంది మరణాలకు కారణమైంది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. పెద్ద మనషుల ఒప్పందం పేరుతో తెలంగాణను ఆంధ్రాలో కలిపిందెవరంటూ నాటి ప్రధాని నెహ్రూను ఉద్దేశిస్తూ దుయ్యబట్టారు. వేలాది మంది మరణాలకు కారణమైన మీరు, మీ కుటుంబం ఇంకెన్ని సార్లు క్షమాపణలు చెప్పాలి?రాహుల్ జీ ఇకనైనా స్క్రిప్ట్ మార్చండి” అంటూ సెటైర్లు విసిరారు.

## బిఆర్ఎస్‌కు ఒకరు ఇన్.. ఒకరు అవుట్

(మొదటిపేజీ తరువాయి)

మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అధికార బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తాకినట్లయితే. అయితే గతంలో టికెట్ల వ్యవహారంలో మంత్రి హరీష్ రావు పై కీలక వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంత రావు కొంతకాలంగా పార్టీకి అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగాలా వద్దా అనే అంశాన్ని తన అనుచరులతో సంప్రదించాక త్వరలో ప్రకటిస్తానని గతంలోనే అన్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తన సోషల్ మీడియాలో ప్రకటించారు. అయితే తన రాజకీయ ప్రయాణం ఏ పార్టీతో కొనసాగుతుందో అన్న అంశాన్ని మాత్రం త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.

## 80 ప్లస్ ఉంటే ఇంటి నుంచే ఓటు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలని నిర్ణయించింది. దీంతో త్వరలో ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సమాచారాన్ని పంపింది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది చివరిలోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎవరు అర్హులన్న విషయంపై.. ఎన్నికల సంఘం తాజాగా రాష్ట్ర ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చింది.30 ఏళ్లు దాటినవారు, దివ్యాంగులు కేంద్ర బలగాల్లో పనిచేస్తున్నవారు, ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది, పోలింగు ఏజెంట్లు, ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తులు ఇలా మొత్తం 11 రకాల వారికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకనే అవకాశన్ని కల్పించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇందు కోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం అధికారులకు సూచించింది. అయితే.. 80 ఏళు దాటినవారు దివ్యాంగులు వారు కోరుకుంటే ఇంటినుంచే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్లను అధికారులు నామినేషన ప్రక్రియ పూర్తైన అభ్యర్థులు ఖరారైన మీదట సిద్ధం చేస్తారు. అంతేకాదు ఇంటినుంచి ఓటువేసే వారికి ప్రత్యేక రంగులో బ్యాలెట్ పత్రాన్ని రూపొందిస్తారు.ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకున్న వారు లిఖిత పూర్వకంగా ఆ ప్రాంత ఎన్నికల అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఆయా ఓటర్ల , ఇంటికి వెళ్లి ఓటు వేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను ఎన్నికల అధికారులు చేయనున్నారు. మునుగోడు, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లోనూ.. కర్ణాటక శాసనసభ ఎన్నిక ల్లోనూ ఈ విధానాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రయత్నం ప్రయోజనకరంగా ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్ని కల్లో అమలు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి 5న విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం 80 ఏళ్లు దాటిన ఓటర్లు తెలంగాణలో 4,87,950 మంది ఉన్నారు. అయితే వచ్చే నెలలో విడుదల చేసే తుది ఓటర్ల జాబితా విడుదల కానున్నది. ఈ జాబితాలో ఇలాంటి ఓటర్లు ఎంతమంది ఉంటారన్న లెక్క తెలనుంది.

### ఆరు గ్యారంటీలతో

# కాంగ్రెస్ గట్టెక్కించేనా..!

(మొదటిపేజీ తరువాయి)

మొదలుపెట్టేసింది.మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్?ఈసారి ఎలాగైనా తెలంగాణలో పాగా వేయాలని చూస్తోంది. అందుకు తగ్గట్టే కార్యాచరణను సిద్ధం చేయటంతో పాటు? విజయభేరి సభతో ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. అంతేకాదు కీలకమైన ఆరు హామీలతో గ్యారెంటీ కార్డును ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాన్ని స్పష్టంగా చెప్పేసింది. ఇప్పుడు ఈ గ్యారెంటీ కార్డుతోనే జనాల్లోకి వెళ్తున్నారు హస్తం నేతలు. దీంతో వచ్చే ఎన్నికల్లో గ్యారెంటీ కార్డు కీలకంగా మారిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కీలకమైన ఆరు హామీలను ప్రకటించింది. ఇందులో ప్రధానంగా మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఏటా రైతులకు ఎకరాకు రూ.15 వేలు,ఇళ్లులేని కుటుంబాలకు ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు,తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంప్రతి కుటుంబానికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉద్యోగాల భర్తీతో పాటు పలు అంశాలను ఇందులో పేర్కొంది. తాము అధికారంలోకి రాగానే ఈ హామీలన్నింటిని అమలు చేస్తామని? స్వయంగా సోనియా గాంధీతో ప్రకటించింపజేసింది రాష్ట్ర నాయకత్వం. ప్రజల్లోకి బలమైన సందేశాన్ని పంపే ప్రయత్నం చేసింది. సీడబ్ల్యూసీ సమావేశాలు, విజయభేరి సభ విజయవంతం కావటంతో? పార్టీలో సరికొత్త ఉత్సాహం నెలకొందిఆరు హామీల గ్యారెంటీని ప్రకటించటంతో నియోజకవర్గాల్లో నేతలు గట్టిగా పర్యటిస్తున్నారు. ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. కేడర్ ను యాక్టివ్ చేస్తూ?. దూకుడుగా ముందుకెళ్లేలాని చూస్తున్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రకటించిన కీలకమైన హామీలను అమలు చేస్తామని చెబుతున్నారు. పెన్షన్లతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ తో పాటు యువతను ఆలోచనలో పడేసేలా ఉద్యోగాల భర్తీ అంశాలను ప్రస్తావిస్తున్నారు. రైతులు, మహిళలతో పాటు యువతను ఆకర్షించేలా మేనిఫెస్టో ఉండటంతో తమకు కలిసివస్తుందని నేతలు గట్టిగా భావిస్తున్నారు. రాష్ట్ర నాయకత్వం కూడా?. నియోజకవర్గాల్లోని నేతలను సమన్వయం చేసేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. రేపోమాపో టికెట్లకు సంబంధించి తొలి జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. 50 మందితో ఈ జాబితా ఉంటుందని తెలుస్తోంది. అసమ్మతికి చోటు ఇవ్వకుండా?. టికెట్లు రాని నేతలకు కూడా హామీ ఇవ్వాలని నాయకత్వం భావిస్తోందిమొత్తంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ? కీలకమైన ఆరు హామీలు ప్రకటించటంతో పాటు కాంగ్రెస్ స్పీడ్ పెంచేసింది. త్వరలోనే ముఖ్య నేతల బస్సు యాత్ర ఉంటుందని తెలుస్తోంది. దీనిపై రేపోమాపో క్లారిటీ వస్తుందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే గ్యారెంటీ కార్డు అస్త్రం కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువస్తుందా..? తెలంగాణ జనాలను మెప్పిస్తుందా??అనేది ఆసక్తికరంగా మారింది.

**కాంగ్రెస్ లో వడపోతలు షురూ...**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసేందుకు కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ దేశ రాజదాని ఢిల్లీలో సమావేశమైంది. కాంగ్రెస్ వార్ రూములో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ నాయకత్వంలో ఈ సమావేశం జరిగింది. స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి జిగ్నేష్ మేవాని, బాబా సిద్దిక్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ, భట్టి విక్రమార్క హాజరు అయ్యారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన రాష్ట్ర నాయకత్వం.. ఆ నివేదికను ఢిల్లీ సమావేశానికి తీసుకువచ్చింది. 119 నియోజ వర్గాలకు దాదాపు 300 పేర్లను స్క్రీనింగ్ కమిటీకి తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సిఫారసు చేసింది. కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ అయిన విషయం తెలిసిందే. అభ్యర్థుల ఎంపికపై దాదాపు రెండున్నర గంటల పాటు కసరత్తు చేశారు. అయితే నిన్న లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఓటింగ్ కారణంగా అర్థాంతరంగా సమావేశం నిలిచి పోయింది. ఈ రోజు సమావేశంతో అభ్యర్థుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. నేడు దాదాపు 40 మంది పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం. తెలంగాణ కాంగ్రెస్ లో గతంలోలా పరిస్థితులు లేకుండా సీనియర్ నేతలందర్నీ లైన్లో పెడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి కమిటీల్లో ప్రాధాన్యం దక్కడం లేదని ఫీలవుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీలకు తాజాగా? స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు.. ఇటీవల వారిద్దరూ? అసంతృప్తిగా ఉంటున్నారు. వెంటనే.. పరిస్థితిని చక్కదిద్దేందుకు స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. మరో వైపు బుస్సు యాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ ప్లాన్ చేసింది. పార్టీ ముఖ్య నేతలతో ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి చేపట్టాలని ప్రాథమికంగా తీర్మానించిన నేతలు.. తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఈ బస్సు యాత్రలో సీనియర్లు అందరూ పాల్గొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా ఉందని.. స్థిరమైన పాలన అందిస్తా మని ప్రజలకు నమ్మకం కలిగేలా ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్త స్వరాలు తగ్గిపోయాయి. పెద్దగా పార్టీకి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు.రెడ్డి పూర్తిగా డామినేట్ చేస్తున్నారన్న విమర్శలు, అలకలు ఉన్నప్పటికీ? .ఆయనకు పూర్తిగా చార్జ్ ఇవ్వలేదని? హైకమాండ్ ఆలోచనతోనే అన్నీ జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీకి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్న సంకేతాలు కూడా గట్టిగా పంపడంతో.. కాంగ్రెస్ లో పరిస్థితి లైన్ లోకి వచ్చిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు మధుయాష్కి గౌడ్ దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డిలు సంవత్సరాలుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడుగూ నిత్యం ప్రజల మద్య ఉంటూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తాను స్థానికుడినే అంటూ ఎల్బీ నగర్ నుండి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో సెగ్మెంట్ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన మొదలైంది. ఆయన రాకను వ్యతిరేకిస్తున్న వారు ఏకంగా గాంధీభవన్ లోనే ఆయనకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వేశారు. దీంతో ఎల్బీ నగర్ నుండి పోటీ ఆయన పోటీ చేసి విజయం సాధించడం అంత సులువు కాదనేది స్పష్టం కాగా గ్రూపు తగాదాలు బహిర్గ తమయ్యాయి. అయితే ఇదంతా కుట్ర ప్రకారం చేస్తున్నారని ఎల్బీ నగర్‌లో తానే పోటీ చేస్తానని ఆయన అంటున్నారు.

# తెలంగాణలో మహిళా ఓటర్లే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కువ. నిజామాబాద్, ఖమ్మం జిల్లాలో వీరిదే ఆధిక్యం. మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ.. కేంద్రం బిల్లు తీసుకురావటంతో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.మహిళా రిజర్వేషన్ బిల్లును తమ ఖాతాలా వేసుకునేందుకు జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయి. తమ వల్లే బిల్లు వచ్చిందంటే.. లేదు తామే బిల్లును తీసుకొచ్చామని క్రెడిట్ కోసం ఆరాటపడుతున్నాయి. ఇక తెలంగాణలో ఆ క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తోంది. తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.13 కోట్లు కాగా.. వీరిలో 1.57 కోట్లకు పైగా పురుష ఓటర్లు ఉన్నారు. 1.56 కోట్లకుపైగా మహిళలు ఉన్నారు. స్త్రీ, పురుష ఓటర్ల మధ్య వ్యత్యాసం కేవలం లక్ష మాత్రమే. దీంతో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని పార్టీలు సమాయత్తమవుతున్నాయి. అందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గత కొంత కాలంగా పోరాడుతున్నారు. ఈ విషయమై ఇటీవల ఆమె ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలని కోరుతూ 47 రాజకీయ పార్టీలకు లేఖలు కూడా పంపారు. ఆ తర్వాత సీఎం కేసీఆర్ సైతం ప్రధాని మోదీకి లేఖ రాశారు. కవిత పోరాటం వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. తమ వల్లే బిల్లు చట్టరూపం దాలుస్తోందని అంటున్నారు. ఆ క్రెడిట్ మె?త్తం తమకే దక్కుతుందని చెబుతున్నారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు మాత్రం ఆ బిల్లుకు తమ వల్లే సాధ్యమైందని చెప్పుకుంటున్నాయి. ఇలా తెలంగాణ ఎన్నికల ముందు ఈ బిల్లు చట్టరూపం దాల్చుతుండటంతో అన్ని పార్టీలు తమ ఎన్నికల ప్రధాన అస్త్రంగా ఎంచుకొని మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. కాగా..దేశవ్యాప్తంగా జనగణన, నియోజవర్గాల పునర్విభజన తర్వాత ఈ బిల్లు అమల్లోకి వస్తుందని కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడించారు. అంటే 2029 ఎన్నికల్లో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించనున్నారు. ప్రస్తుతం ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్థానాలను (119) బట్టి దాదాపు వారికి 40 సీట్లు దక్కుతాయి. ఇక 17 లోక్‌సభ స్థానాలకు గాను 5 నుంచి 6 స్థానాలు రిజర్వ్ కానున్నాయి.

# బిఆర్ఎస్ పార్టీలోకి ఏపూరి సోమన్న

(మొదటిపేజీ తరువాయి)

కనీసం సంప్రదించకుండానే షర్మిల నిర్ణయాలు తీసుకోవడంతోనే ఏపూరి సోమన్న అసంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. ఈ తాజా రాజకీయ పరిణామాలతో కొందరు బిఆర్ఎస్ ముఖ్య నేతలు ఏపూరి సోమన్నకు టచ్ లోకి వచ్చారు. దీంతో ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరాలన్న నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ కాలం నుండి కీలకంగా పని చేసిన సాయిచంద్ ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా తన పాట రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లేలా పనిచేసిన సాయిచంద్ మరణిం చడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేయడం కోసం ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. వైయస్ షర్మిల వైయస్సార్ టిపిని కాంగ్రెస్ పార్టీలో విలీనం దాదాపు ఖరారైన నేపథ్యంలో, ఏపూరి సోమన్న కాంగ్రెస్, బిజెపిల వైపు చూడకుండా ముందు చూపుతోనే ఏపూరి సోమన్నతో చర్చలు జరిపినట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాల సమాచారం. ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకుంటే రాబోవు ఎన్నికల్లో సోమన్న పాటల రూపంలో ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించుకునేలా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు చర్చ కొనసాగుతుంది. ఈ తాజా



రాజకీయ పరిణామాలు పూర్తిస్థాయిలో గమనిస్తే త్వరలోనే ఏపూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం దాదాపు ఖరారు అయినట్లే. ఇదే గనుక జరిగితే ఏపూరి సోమన్నకు బిఆర్ఎస్ పార్టీ నుండి కీలక పదవి దక్కే అవకాశం లేకపోలేదు.


## సంపాదకీయం

# పార్లమెంట్‌లో తగ్గుదల.. అసెంబ్లీలో పెరుగుదల

డీ లిమిటేషన్ జరిగితే తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గి... అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో నాలుగు ఎంపీ స్థానాలు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. అటు ఏపీలోనూ లోక్ సభ నియోజకవర్గాల సంఖ్య పడిపోనుంది. 2026లో లోక్ సభ స్థానాల విభజనపై చేపడితే తెలంగాణలో మూడు నుంచి నాలుగు సీట్లు తగ్గే అవకాశం ఉంది. అటు ఏపీలోనూ అదే స్థాయిలో సెగ్మెంట్ల సంఖ్య తగ్గే ప్రమాదం ఉంది. అయితే ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల సంఖ్య పెరిగే చాన్స్ కనిపిస్తోంది. ఏపీలో 50, తెలంగాణలో 34 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఏపీలో 25, తెలంగాణలో 17 మొత్తం 42 లోక్ సభ స్థానాలున్నాయి. 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకొని డీలిమిటేషన్ చేస్తే 37 పార్లమెంటు స్థానాలకు తగ్గుతాయి. 2026లో లెక్కలు తీసి డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే 34 కు పడిపోయే ప్రమాదం ఉందని వాషింగ్టన్ కు చెందిన కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నివేదిక వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 5 నుంచి ఎనిమిది లోక్ సభ స్థానాలు తగ్గుతాయని తెలిపింది. ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో 1971 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకొని డీలిమిటేషన్ చేపట్టారని.. దక్షిణాదిలోనూ అదే నిబంధనలు వర్తింపజేయాలని తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్ కుమార్ అంటున్నారు. తెలంగాణలాంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల లోక్ సభ స్థానాలను తగ్గిస్తే కేంద్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందంటున్నారు. దీనిపై సీఎం కేసీఆర్ జాతీయ స్థాయిలో గళం విప్పే అవకాశం ఉంది. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ దీనిపై ఇదివరకే స్పందించారు. దక్షిణాదిపై వేలాడే కత్తిగా ఆయన అభివర్ణించిన విషయం తెలిసిందే. డీలిమిటేషన్ లో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇవ్వాలని స్టాలిన్ కోరారు. డీలిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగడం విశేషం. నియోజకవర్గాలను 119 నుంచి 153కి పెంచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ జరిగితే అది సాధ్యమయ్యే సూచనలున్నాయని కార్నెగీ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నివేదిక వెల్లడించింది. అదే విధంగా ఏపీలో ప్రస్తుతం ఉన్న 175 సీట్లు 225కి పెరగనున్నాయని పేర్కొంది. భారతదేశ పౌరులందరి ఓటుకు ఒకే విలువ ఉండాలని రాజ్యాంగం కోరుకుంటుంది. కానీ ప్రస్తుతం యూపీలో 30 లక్షల జనాభాకు ఒక ఎంపీ ఉంటే, తమిళనాడులో 18 లక్షల జనాభాకు ఒక ఎంపీ ఉన్నారు. అంటే ఇప్పుడు తమిళ ఓటరు విలువ ఎక్కువ, యూపీ ఓటర్ విలువ తక్కువ అవుతుంది కదా.. అలా జరగకుండా ఉండటం కోసం జనాభా ఆధారంగా ఎప్పటికప్పుడు నియోజకవర్గాలు పునర్విభజన చేయాలని కేంద్రం భావిస్తోంది. ప్పటివరకూ భారతదేశంలో పార్లమెంటు,శాసనసభల్లో 14 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. ఇది ప్రపంచ సగటు కంటే చాలా తక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి. ఉభయసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది?కరెక్టే కానీ ఇది పూర్తిగా అమల్లోకి రావాలంటే మాత్రం 2027 లేదా 2029 వరకూ ఆగాల్సిందే. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని మోదీనే పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రకారం లోక్ సభ, శాసనసభల్లో మూడో వంతు సీట్లు మహిళలకు కేటాయించాలి. ఢిల్లీ అసెంబ్లీతో సభా అన్ని రాష్ట్రాలకూ ఇది వర్తిస్తుంది. చట్ట సభల్లో మహిళల ప్రాధాన్యం పెంచడం కోసమే దీనిని తీసుకువచ్చారు. నియోజక వర్గాల పునర్విభజన తర్వాత రొటేషన్ ప్రక్రియలో రిజర్వ్ సీట్ల కేటాయింపు ఉంటుంది. బిల్లు చట్టంగా మారిన తర్వాత, నియోజకవర్గాల పునర్నిర్మాణం తర్వాత మాత్రమే కోటా అమలు చేయడానికి అవుతుంది.జనాభా లెక్కల ప్రకారం 2027లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుంది. దాని తర్వాత మహిళా కోటా అమల్లోకి వస్తుంది. 2027లో జనాభా లెక్కలు నిర్వహిస్తే?పునర్వ్యస్థీకరణ జరగడానికి మరో రెండు ఏళ్ళు పట్టవచ్చని అంచనా. అలా అయితే మహిళా బిల్లు పూర్తిగా అమల్లోకి వచ్చేది 2029లోనే. రూల్ ప్రకారం 2021లో జనాభా లెక్కలను నిర్వహించాల్సి ఉంది, కానీ కోవిడ్ కారణంగా ఆలస్యమైంది. చట్ట సభల్లో 15 ఏళ్ళపాటూ మహిళలకు రిజర్వేషన్లు అమల్లో ఉంటాయి. దీని తర్వాత కాల వ్యవధిని పొడిగించే అవకాశం ఉంది. మహిళా బిల్లులో షెడ్యూల్ కులాలు, తెగలకు రిజర్వేషన్ ఉంది. ఓబీసీలకు మాత్రం అవకాశం ఇవ్వలేదు. రాజ్యసభ, రాష్ట్రమండలిలో కూడా ఋ రిజర్వేషన్ వర్తించదు.ఈ లెక్కన నియోజకవర్గాలను పునర్విభజన చేస్తే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

# వైద్యం పై నిర్లక్ష్యం

**బావులలో దర్శనమిస్తున్న ప్రభుత్వ మందులు**
**ప్రజలకు ఆమడ దూరంలో వైద్య సేవలు**
**పట్టించుకోని అధికారులు**



**తుగ్గలి –ప్రభాత సూర్యుడు:** ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చిస్తుంది.గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రభుత్వం పంచాయతీకి ఒక ఏయన్ఎం లను నియమించింది.ప్రజలకు ప్రభుత్వ వైద్యం త్వరగా అందించేందుకు ఆశ కార్యకర్తలను కూడా నియమించింది.ఐతే అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు చేరవేయవలసిన వివిధ రకాల మందులు బావులలో దర్శనమిస్తున్నాయి.దింతో ప్రభుత్వ లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి.వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో బస్టాండ్ వెనుక ఉన్న పాడుపడ్డ బావిలో ప్రభుత్వం సరఫరా చేసిన మందులు కనిపించాయి. స్థానిక ఏయన్ఎం, ఆశ కార్యకర్తలు ప్రజలకు పంపిణీ చేయవలసిన ప్రభుత్వ మందులు పంపిణీ చేయకుండా ఇలా నిర్లక్ష్యంగా పడేస్తున్నారని పలువురు గ్రామస్తులు తెలిపారు. పిహెచ్సి నుండి పోటీ పడి మందులు తెచ్చుకొని నిరూప యోగంగా, నిర్లక్ష్యంగా పాడుబడ్డ బావులలోనూ, దిబ్బలలోనూ పడేస్తున్నారని స్థానికులు తెలిపారు. వైద్యాధికారులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందని వారు తెలిపారు.స్థానిక ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని, పలుమార్లు పగిడిరాయి వైద్యాధికారికి తెలిపినా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# నవదీప్‌కు బిగిస్తున్న ఉచ్చు

(మొదటిపేజీ తరువాయి)
లేదంటూ కోర్టును ఆశ్రయించి.. ముందస్తు బెయిల్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. కాగా.. అనంతరం పోలీసులు వినిపించిన వాదనల తర్వాత.. నవదీప్‌కు మంజూరైన ముందస్తు బెయిల్ కాస్త రద్దయింది. దీంతో.. పోలీసులు ఆయనకు నోటీసులు పంపించారు.ఇదిలా ఉంటే.. మాదాపూర్ డ్రగ్స్ కేసులో పోలీసులు ఇప్పటివరకు మొత్తంగా 11 మందిని అరెస్ట్ చేశారు. అందులో నవదీప్ సన్నిహితుడైన రామ్ చంద్ కూడా ఉన్నాడు. ఆయన ఇచ్చిన సమాచారం మేరకే.. నవదీప్ కూడా డ్రగ్స్ కన్స్యూమర్‌గా గుర్తించారు. అయితే.. ముందుగా పరారీలో ఉన్నారంటూ పోలీసులు స్టేట్ మెంట్ ఇవ్వగా.. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ స్పదించాడు నవదీప్. అయితే.. తనకు ఈ కేసుకు ఎలాంటి సంబంధం లేదంటూ వివరణ కూడా ఇచ్చారు. అయితే.. అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని.. తాను ఎవరి ద్వారా డ్రగ్స్ కొన్నాడు, ఎక్కడ కొన్నాడు.. అన్న వివరాలు త్వరలోనే బయటకొస్తాయంటూ పోలీసులు పేర్కొన్నారు. రాంచందర్‌తో నవదీప్‌కు ఉన్న పరిచయాలపై పోలీసులు ఆధారాలు సేకరించారు. వాట్సాప్ ఛాటింగ్‌తో పాటు.. కాల్ డేటాను కూడా సేకరించారు. వీటి ఆధారంగానే నవదీప్‌ను పోలీసులు ప్రశ్నించనున్నట్టు తెలుస్తోంది. గతంలోనూ.. టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నవదీప్ పలుమార్లు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు మళ్లీ విచారణకు హాజరవ్వాలంటూ పోలీసుల నుంచి నోటీసులు రావటంతో నవదీప్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్టే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో నవదీప్ ఎలాంటి స్టెప్ తీసుకోనున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# బీఆర్‌ఎస్‌లో అసమ్మతి సెగ..!

(మొదటిపేజీ తరువాయి)
బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతోందన్నది అసమ్మతి నేతల వాదన.సిట్టింగ్‌లకు టికెట్లపై కొన్నిచోట్ల చెలరేగిన అసంతృప్తులు చల్లారినా ఇల్లందులో వేడి మరింత పెరుగుతోంది. టికెట్ల ప్రకటన తర్వాత నియోజక వర్గాలకు ఇంచార్జిలను నియమించింది బీఆర్ఎస్ నాయకత్వం. ఇల్లందు బాధ్యతలను పార్టీ ఎంపీ వద్దిరాజు రవికి అప్పగించారు. వారం క్రితం ఎంపీ ఇల్లందులో భారీ ర్యాలీతో ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే పార్టీ ర్యాలీకి, సభకు అసమ్మతి నేతలు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యే భర్త, మున్సిపల్ చైర్మన్ మధ్య సయోధ్య కుదిర్చేందుకు ప్రయత్నించారట ఎంపీ వద్దిరాజు రవి. అయితే రాజీ ప్రయత్నాల్లోనూ ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందనీ.. పరస్పరం విమర్శలు చేసుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో కలిసి పని చేసేది లేదని తేల్చిచెప్పేశారట ఇల్లందు మున్సిపల్ చైర్మన్. ఇల్లందు బీఆర్ఎస్‌లో అసమ్మతి ఇప్పటిది కాదు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ వర్గాల మధ్య ఎప్పట్నించో వివాదం నడుస్తోంది. ఇల్లందు మున్సిపాలిటీలో తనకు వ్యతిరేకంగా కొందరు కౌన్సిలర్లను ఎమ్మెల్యే భర్త హరిసింగ్ చేరదీశాడని మున్సిపల్ చైర్మన్ అనుమానిస్తున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేసి ఇబ్బందులు పెట్టారని, మళ్లీ హరిప్రియకే టికెట్ ఇవ్వడం పార్టీకి తీవ్ర నష్టమేనంటోంది మున్సిపల్‌చైర్మన్ వర్గం. పార్టీని కాపాడుకునేందుకే సిట్టింగ్‌కి టికెట్ వద్దని తాము ఎంతచెప్పినా ఆమెకే అవకాశం ఇచ్చారంటోంది. రెండువర్గాల మధ్య పార్టీ ముఖ్యనేతలు ఎన్నిసార్లు పంచాయితీలు పెట్టినా సీన్ మారడంలేదు. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఇల్లందులో పార్టీ నేతల మధ్య సమన్వయం ఇంచార్జికి సవాలుగా మారింది. కీలక సమయంలో ఇల్లందులో ఇంటిపోరు చివరికి కొంపముంచేలా ఉందని టెన్షన్ పడుతోంది.

# ఆల్ ఈజ్ వెల్

(మొదటిపేజీ తరువాయి)
మొదటి నుంచి జనగామ నియోజకవర్గంపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కన్నేసి పెట్టారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పై సొంత కూతురే తిరుగుబాటు చేయడం, నియోజకవర్గంలో భూఅవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న యాదగిరి రెడ్డికి, పల్లా రాజేశ్వర్ రెడ్డి రూపంలో వ్యతిరేక పవనాలు వీసాయి. దీంతో జనగామ సీటు పెండింగ్లో పడింది. ఇదిలా ఉంటే స్టేషన్ ఘనపూర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తాటికొండ రాజయ్యకు కాకుండా కడియం శ్రీహరికి స్టేషన్ ఘనపూర్ టికెట్ కేటాయించడంతో రాజయ్య అసంతృప్తి చెందారు.

ఈ పరిణామాలతో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్యల ద్వారా వ్యతిరేకత రాకుండా వారిని బుజ్జగించే పనిని ముఖ్యమంత్రి కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అప్పగించారు. రహస్య చర్చల తర్వాత పల్లా రాజేశ్వర్ రెడ్డికి జనగామ టికెట్ను ఖరారు చేశారు.

సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన ముత్తిరెడ్డికి యాదగిరి రెడ్డి టిఎస్ఆర్టిసి చైర్మన్ పదవిని , తాటికొండ రాజయ్య రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ పదవులు అందిస్తామని కేటీఆర్ హామీ ఇవ్వడంతో జనగామ, స్టేషన్ ఘనపూర్ ల టికెట్ల పంచాయితీకి తెరపడింది. దీంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు తృప్తి చెందారు.

# జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

**- 5 లక్షల ప్రమాద బీమాతో ఆర్థిక భరోసా**
**నియోజకవర్గ ఇంచార్జీ జనార్దన్**



**జగిత్యాల –ప్రభాత సూర్యుడు:** దేశంలో ఏ రాజకీయ పార్టీ కల్పించని విధంగా జనసేన పార్టీ సభ్యత్వంలో కార్యకర్త కుటుంబ భద్రతపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను జనార్దన్ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ కిట్టులో పవన్ కళ్యాణ్ మనోగతాన్ని ముద్రించిన పుస్తకం, పార్టీ నోట్ బుక్, సభ్యత్వ ఐడి, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసు, 5 లక్షల బీమాతోపాటు గాయపడితే 50 వేల తక్షణ ఆర్థిక సహాయం అందించే భరోసా కల్పిస్తున్న బ్రోచరును అందించామన్నారు. నియోజకవర్గములో 150 మందికిపైగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ప్రతి పల్లెకు జనసేన్స్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జనార్దన్ తెలిపారు. రాయికల్, సారంగపూర్ గ్రామాల్లో భూతు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము, ఉపాధ్యక్షులు బొల్లి లక్ష్మణ్, సెక్రటరీ గొడుగు శ్రీనివాస్, గొడిసెల మనోజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు చింత సుదీర్ ఉపాధ్యక్షులు కిరణ్ సింగ్, రాయికల్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సెక్రటరీ బాబు శివ కుమార్, సారంగపూర్ మండల నాయకులు తోకల శ్రీధర్, సంజీవ్, సంకీర్తన్,వీర మహిళ విభాగం మొగులోజి విజయ, పద్మ, ఉమాదేవి, స్వప్న, జన సైనికులు తదిరతులు పాల్గొన్నారు.

# అంబర్పేట బిజెపిలో భారీ షాక్

**హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు:** బీజేపీ కి సీనియర్ నేత రాజీనామా చేసారు. మాజీ గ్రేటర్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి బిజెపి పార్టీలో అవమానాలు భరించలేక పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. బిజెపి పార్టీకి గత 43 సంవత్సరాలుగా పని చేసిన నాకు సరైన గుర్తింపు రాకపోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ కంటతడి పెట్టారు. అంబర్పేట బిజెపి సీనియర్ నాయకులు, మాజీ గ్రేటర్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మావతి రెడ్డితో కలిసి ఆయన పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీకి రాజీనామా చేస్తూ నేను ఎవరిని నిందించడం లేదు. గతంలో రెండు సార్లు గ్రేటర్ అధ్యక్షుడిగా పనిచేసి మరో రెండు సార్లు మలక్పేట బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి ఈసారి అంబర్పేట అసెంబ్లీ సీటు ఆశించినట్లు తెలిపారు. ఇదే విషయంపై కిషన్ రెడ్డిని ఎన్నిసార్లు కలవడానికి ప్రయత్నించిన కిషన్ రెడ్డి కలవడానికి నిరాకరించారని అన్నారు.



# కాంగ్రెస్ కే గ్యారంటీ లేదు

**ఖమ్మం – ప్రభాత సూర్యుడు:**

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం నాడు ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. మండలంలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ తండాలను పంచాయతీలుగా చేసింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అని మీ గ్రామాన్ని మీరే పాలించుకునే అవకాశం మీకు కల్పించిందని అన్నారు.

ఒకప్పుడు మండలం కు ఒక కోటి రూపాయలు రావడం గగనం. కానీ నేడు మండలంలో ప్రతీ గ్రామానికి కోటి రూపాయలకు పైగా ఇప్పటికే ఇచ్చి అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వందన్నారు. మళ్లీ మన ప్రభుత్వం ను గెలిపించుకుంటే ఇలాంటి అభివృద్ధి కోసం మరిన్ని కోట్లు తీసుకువస్తానని అన్నారు.వచ్చే సారి నుండి మహిళలకు ఖమ్మం స్థానం రిజర్వ్ అయితే, నా ఇంట్లో నుండి ఎవరు పోటీలో ఉండరని స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేసిన మహిళలు మాత్రమే పోటీలో ఉంటారన్నారు. కొందరు దండాలు పెట్టుకుంటు వస్తారు దండం పెట్టి కనిపించరు వాళ్ళకు దూరం గా ఉండాలని సూచించారు. ఎవడికి కావాలి మీ గ్యారెంటీ కార్డు.. ఇన్నాళ్లు ఏమైంది మీ గ్యారెంటీ. మీకే లేదు గ్యారెంటీ .. ఇంకా ప్రజలకు ఎం గ్యారెంటీ ఇస్తారు వీళ్ళు అని కాంగ్రెస్ పార్టీ ని విమర్శించారు.



# నిరుపేద కుటుంబానికి అండగా బిఎన్ఆర్ ట్రస్ట్

**- ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**

**యాచారం-ప్రభాత సూర్యుడు:** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారీ లావణ్య కుమార్తె పూర్ణిమ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు పూర్ణిమ గురించి స్థానికుల ద్వారా విషయం తెలుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి వారి కుటుంబానికి వైద్యం కోసం అయ్యే ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థికంగా 10,000 రూపాయలు అందజేశారు. వారికి ధైర్యాన్ని ఇచ్చి కుటుంబానికి ఎల్లవేళలా బి ఎన్ ఆర్ ట్రస్ట్ అండ దండ వుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, గ్రామ కరోబార్ నూకం మహేందర్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి కలెక్టర్ హరీష్ సమీక్ష**



**రంగా రెడ్డి - ప్రభాతసూర్యుడు:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ సమస్యలపై వెంటనే సమగ్ర నివేదికలు పంపాలని, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టనున్నట్లు రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కలెక్టర్ హరిషతో కలిసి శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల భూసమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ), జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట్ రమణారెడ్డిలు వివిధ గ్రామాల సమస్యలు ప్రత్యేకంగా కలెక్టర్ వివరించారు. ఈ మేరకు రైతులు కలెక్టర్ హరీష్ కు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, తాసిల్దార్లు అన్వర్, శ్రీకాంత్ రెడ్డి, రవీంద్ర దత్తు, ప్రసాద్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ నేతలు జక్కా రామ్ రెడ్డి, చక్రవర్తి గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిమ్స్‌లో ఈ నెల 24 నుంచి 30 వరకు చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు:** చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయనున్నారు. ఈ నెల 24 నుంచి 30 వరకు నిమ్స్ మిలీనియం బ్లాక్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప తెలిపారు. బ్రిటన్ డాక్టర్ రమణ దన్నపునేని ఆధ్వర్యంలో పది మంది వైద్య బృందంతో పాటు నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు, వైద్య బృందం, నిలోఫర్ ఆస్పత్రి వైద్యులు సర్జరీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.నవజాత శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు గుండెలో రంధ్రం, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందిస్తారని వివరించారు. వివరాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు 040-23489025 ఫోన్ నెంబర్‌లో సంప్రది ంచవచ్చన్నారు.

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్

# కార్యాలయం ముట్టడి చేసిన ఎంఆర్‌పిస్ నాయకులు

**- కొమ్ము మహేష్ , పెంటనోల్ల నరసింహ**
**-నమ్మక ద్రోహం చేసిన బిజేపి**
**-రాజకీయంగా బొందపెడుతాం**




**ఆదిభట్ల-ప్రభాత సూర్యుడు:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా మాదిగ జాతికి నమ్మకద్రోహం చేస్తున్న బిజెపిని రాజకీయంగా బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ముట్టడిని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది.ఎమ్ఎస్ పి, ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ కార్యకర్తలకు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది.బలవంతంగా నాయకులను అదుపులోకి తీసుకుని వాహనంలో అదిబట్ల పోలీస్ స్టేషన్ తరలించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జి ఎమ్మార్పీఎస్ కొమ్ము మహేష్ మాదిగ ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా రావు గళ్ళ బాబు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని బానుప్రసాద్, ఎంఎస్పి సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ,శంకర్రావు మాదిగ బత్తిన సుధాకర్ మాదిగ, కిరణ్ పూలే మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు జిల్లా కడిగాళ్ల ప్రవీణ్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ బిజెపి అంటే నమ్మక ద్రోహానికి నయవంచనుకు మారుపేరుగా మారిందని అన్నారు. ముప్పై ఏళ్లుగా మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న మహిళా బిల్లును పార్లమెంట్ లో పెట్టిన కేంద్ర ప్రభుత్వం ముప్పై ఏళ్ళ నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం పార్లమెంట్ లో బిల్లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తగా పని చేస్తానని చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టించకుండ ఏ మొఖం పెట్టుకొని తెలంగాణకు వస్తాడో చూస్తామని హెచ్చరించారు. ప్రధానమంత్రితో కిషన్ రెడ్డి ఎందుకు వర్గీకరణ గురించి మాట్లాడం లేదని ప్రశ్నించారు. పార్లమెంట్ సమావేశాలు నేటివరకు ఉన్నందున తక్షణమే బిల్లు పెట్టి బిజేపీ తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే రాజకీయ నిర్ణయం తీసుకుని బిజేపిని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా మాదిగ, ఉప కులాలు పని చేస్తారని హెచ్చరించారు. తెలంగాణలో 50 లక్షల జనాభా, 10 % ఓటు బ్యాంక్ ఉన్న మాదిగ, ఉప కులాల ప్రజలను బిజేపీ దూరం చేసుకోవద్దని అన్నారు. ఇక దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు, రావుగాళ్ల బాబు మాదిగ మద్దిలేటి మాదిగ, క్యాసరం శంకర్ రావు మాదిగ బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ప్రవీణ్ మాదిగ, శివ శంకర్ మాదిగ, కిరణ్ పూలె మాదిగ, కొమ్ము మహేష్ మాదిగ, నాని భానుప్రసాద్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ,వంశీ మాదిగ, చిర్ర శ్రీను మాదిగ,సతీష్ మాదిగ, ఆనంద్ మాదిగ, రాజు మాదిగ, రాజు మాదిగ,శివ శంకర్, రాంచంద్రయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్లకు కనీస వేతనం పెంచాలని డిమాండ్

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య**
**- సిఐటియు మండల కార్యదర్శి చందు నాయక్**
**- అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక డిప్యూటీ తాసిల్దార్ సమ్మె నోటీస్ అందజేత**




**యాచారం:- ప్రభాత సూర్యుడు :** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మె సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండల బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె నోటీసు యాచారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక , డిప్యూటీ తాసిల్దార్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టి బి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 తేదీ వరకు ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులతో చర్చించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో 25 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించి ప్రభుత్వం దిగేవచ్చే వరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ముక్తా బాయ్, శోభారాణ,పద్మ ,లలిత స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ గరిష, జంగమ్మ ,మమత ముక్తాబాయి, బాలమ్మ సువర్ణ, నరసమ్మ , సుశీల పద్మ బుజ్జి , సువర్ణ యాదమ్మ గౌస్య, అలివేలు రమాదేవి మంజుల సరూప లలిత గోవిందమ్మ , బేగం ప్రమీల వైదేవి బాలమని శోభారాణి, గిరిజ, సువర్ణ రాణి యాదమ్మ సైదమ్మ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల

# లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :**

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమ, రుణ మాఫీ, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం. రిలీఫ్ ఫండ్, తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటి లబ్ధిదారు వివరాలను, వారికి ఇప్పటి వరకు మంజూరైన నగదుకు సంబంధించిన వివరాల నివేదికను తమకు సమర్పించాలని ఆమె తెలిపారు. మత్స్య శాఖ ద్వారా ఇంతవరకు అర్హులైన లబ్ధిదారులకు 2014 నుండి 2023 వరకు ఏమేమి బెనిఫిట్స్ ఇచ్చారు, లబ్ధిదారులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలు రెండు రోజుల్లోగా తమకు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరియు పాఠశాలలో మౌళిక వసతుల కల్పన గురించి, గ్రామ పంచాయతి భవనాలు, రోడ్లు, మురికి కాల్వలు మొదలగు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రగతి నివేదికలు తయారు చేయుటకు గాను, వివిధ అభివృద్ధి పథకాల క్రింద మంజూరు అయిన నిధులు మరియు లబ్దిదారుల పూర్తి సమాచారం 2 రోజులలో సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి. పూర్ణచంద్ర రావు, రెవిన్యూ డివిజన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# టీడీపీ దీక్షలకు పలువురి మద్దతు

**నిజామాబాద్ - ప్రభాత సూర్యుడు :**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం లో చంద్రబాబు కి పెరుగుతున్న మద్దతు మొన్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే షకీల్, నిన్న కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, శుక్రవారం బి.జే.పి పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి లు చంద్రబాబు నాయుడు అభిమాన సంఘాలు చేపట్టిన నిరసన దీక్షకు మద్దతు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మద్దతు గా ఆయన అభిమాన సంఘాలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు మద్దతు పెరుగుతోంది. .నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు నిన్న కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మద్దతు తెలుపగా నేడు బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డి,మోహన్ రెడ్డి లు దీక్ష శిబిరం వద్ద సి.బి.ఎన్ ప్లకార్డులు చేతపట్టి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బి.జే.పి నాయకులు ప్రకాష్ రెడ్డి,మోహన్ రెడ్డి లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు.. చంద్రబాబు నాయుడు విజినరి లీడర్ అని అలాంటి వ్యక్తి ఆలోచనల వల్ల లక్షలాది మంది ఐ.టి ఉద్యోగాలు పొందరాని అన్నారు..ఆధారాలు లేకుండా కనీసం ఎఫ్.ఐ.ఆర్ లో పేరు లేకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా చేసిన వ్యక్తిని కేవలం రాజకీయ కక్ష్య తోనే అరెస్టు చేసారని మండి పడ్డారు.. రాబొయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టి.డి.పి పార్టీ దే విజయం అని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215